ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, న్యూజెర్సీ తెలుగుకళా సమితి, రాజాలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో

# భావి ప్రపంచం

క్రీ.శ మూడు వేల సంవత్సరం.

నేను బాల్కనీలో నిలబడి వీపు మీద వ్రేలాడుతున్న ఆక్సిజన్ సిలిండర్ నాబ్ తెరిచాను. చల్లని వాయువు ముక్కు పుటాలకి తాకింది. మూడు వందల యాభై అయిదవ అంతస్తులో వున్న మా అపార్ట్‌మెంటు మీది నుంచి చూస్తుంటే అంతా మసక మసకగా కనబడుతోంది.

వాతావరణ కాలుష్యం రెండు వందల సంవత్సరాల క్రితం తీవ్రరూపం దాల్చింది. పరిశ్రమలు విడిచిన రసాయనాలు, వాహనాలు విడిచిన కార్బన్ మోనాక్సైడ్, దుమ్ము, ధూళి కారణంగా వాతావరణం పూర్తిగా పాడై పోవడమో కాదు. ఓజోన్ పొరకు ఏర్పడ్డ రంధ్రం మీటరు వ్యాసార్థంతో ప్రమాదకరమైన పరిమాణంకి చేరుకుంది. ఈ పరిమాణంతో అతినీలలోహిత కిరణాలు భూమికి చేరుకుని మనుషుల చర్మాల మీద దారుణమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరవయ్యో శతాబ్దంలో ఓజోన్ పొర రంధ్రం ఒక మైక్రాన్ మాత్రమే వుండేది.

సహజ వనరులన్నీ పూర్తిగా అయిపోయాయి. నదులన్నీ ఇంకిపోయాయి. ఆనకట్టలు అనవసరం కనుక వాటిని కూడా కూలగొట్టి అపార్ట్‌మెంట్స్ కట్టేశారు. భూమి మీద చెట్టు అన్నది లేదు. అంతా కాంక్రీట్ జంగిల్.

నేను హిస్టరీలో డాక్టరేట్ చేశాను. ఇరవయ్యో శతాబ్దంలో 'జీవన విధానం' అన్న సబ్జెక్ట్ తీసుకుని థీసిస్ సబ్‌మిట్ చేశాను. నా పరిశోధనలో నేను తెలుసుకున్న విషయాలు చాలా ఆశ్చర్యకరంగా వున్నాయి.

ఒకానొకప్పుడు ఈ భూమి అడవులలో హరిత సౌందర్యంతో కళకళలాడుతూ వుండేదట. ఆక్సిజన్ సిలిండర్ అవసరం లేకుండానే మనుషులు తిరిగే వారట. నదులు నిండుగా ప్రవహిస్తూ వుండేవట. ఆకాశం నుండి వర్షం పడేదట. అన్నింటికంటే నన్ను ఎక్కువగా ఆకర్షించినది అప్పటి 'కుటుంబ వ్యవస్థ'.

ఇరవయ్యో శతాబ్దంలోలా ఇప్పుడు 'కుటుంబం' అనడానికి వీలు లేదు. ఎవరి వీర్యకణం ఏ స్త్రీ అండంతో ఫలదీకరించారో తెలియదు. సెక్స్‌ని ఎంజాయ్ చేయవచ్చు కాని గర్భం ధరించడానికి ఏ స్త్రీకి అధికారం లేదు. ప్రభుత్వం అనుమతి తీసుకుని బిడ్డని కనాలి. కనే ముందు కొన్ని వేల పరీక్షలు చేస్తారు. స్త్రీ అండానికి మేచ్ అయ్యే వీర్యకణం ప్రభుత్వమే సెలక్ట్ చేసి స్త్రీ గర్భాశయంలోకి ఇన్‌సెమినేట్ చేస్తుంది. అది భర్తదే కావచ్చు. లేదా ఎవరిదైనా కావచ్చు. ఆ విషయం రహస్యంగా వుంచబడుతుంది. మాతృత్వం అన్నవరం లభిస్తుంది కాని పుట్టిన బిడ్డ 'మన స్వంతం' అన్న ప్రసక్తి రాదు. అందుకే ఇప్పుడు 'మెంబర్స్ గ్రూప్'గా కుటుంబాన్ని పిలుస్తున్నారు.

ఈ విధంగా ప్రభుత్వం ఎందుకు చెయ్యవలసి వచ్చిందంటే– వాతావరణంలోని సమతుల్యం నాశనమైన తర్వాత ఆరోగ్యం మీద, మగవాడి వీర్యకణాల మీద దారుణమైన ప్రభావాన్ని చూపింది. పుట్టిన పిల్లల్లో సగం మంది మెదడు సరిగ్గా ఎదగని వాళ్ళు పుట్టారు. ప్రభుత్వం జరిపిన సర్వేలో ఈ విషయం బయటపడడంతో అనుమతి లేకుండా గర్భం ధరించే హక్కును స్త్రీకి తొలగించింది. ఇది ఆరోగ్యరీత్యా తీసుకున్న నిర్ణయం తప్ప వాళ్ళని అణగదొక్కాలని కాదు.

ఇరవై అయిదు వందల సంవత్సరంలో డాక్టర్లు "ఫుడ్ టాబ్లెట్స్" కనుక్కున్న తర్వాత స్త్రీ విమోచనోద్యమాలకి ఒక పరిష్కారం దొరికినట్టయింది. "వంట" అవసరం తప్పిపోయింది. రోజుకు మూడుపూర్లు స్వాప్ నీళ్ళతో ఆ మాత్ర వేసుకుంటే చాలు.

సముద్రాల్లోని నీరు ఫిల్టర్ చేసి సాల్ట్స్ తొలగించి 'మెంబర్స్ గ్రూప్'లో ఒక్కొక్కరికీ నెలకు లీటర్ చొప్పున ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. అవి తప్ప ఏ నీళ్ళూ తాగకూడదు. అలా తాగి చచ్చిపోయిన కేసులూ వున్నాయి.

మూడవ ప్రపంచ యుద్ధంలో అన్ని దేశాల మీదా అణుబాంబుల వర్షం కురిసింది. బఠాణీ గింజ పరిణామంలోకి మారిన అణుబాంబు ఆంధ్రదేశంలో వున్న వాళ్ళందరినీ చంపగలదు. అక్కడక్కడా బతికున్న వాళ్ళను జీవచ్ఛవాలుగా చెయ్యగలదు. క్షిపణులతో ఆకాశం, బాంబులతో భూమి దద్దరిల్లిపోయింది. భూమి మీద ఎనభై శాతం మంది మాడిపోయి బూడిదై పోయారు. పది శాతం తర్వాత పోయారు. పది శాతం డబ్బున్న మిలియ

నీర్లు చంద్రమండలంలో అంతర్గతంగా మార్పులు సంభవించి ఆ గ్రహం మానవ నివాస యోగ్యమైంది. డబ్బున్న వాళ్ళు అక్కడ ప్లాట్లు కొనుక్కుని ఇళ్ళు కట్టుకున్నారు.

మూడవ ప్రపంచ యుద్ధం ముందే ఊహించిన



అన్ని దేశాల ప్రభుత్వాలూ ముఖ్యమైన వారి వీర్యకణాలను, స్త్రీల అండాలను భద్రపర్చాయి. తర్వాత క్లోనింగ్ ద్వారా మనుషుల్ని పోలిన మనుషుల్ని తయారు చేశారు.

దాదాపు రెండు వందల సంవత్సరాలు భూప్రపంచం అంతా శ్మశానంగా వుండి పోయింది. చంద్రగ్రహణం మీద నుండి చూస్తే భూమి మండుతున్న సూర్యగోళంలా కనబడేదట.

చాలా గమ్మత్తయిన విషయం ఏమిటంటే ఇరవయ్యో శతాబ్దంలో చంద్రగ్రహణం నివాస యోగ్యమో కాదో తెలుసుకోవడానికి అక్కడికి వెళ్ళి పరిశోధనలు చేసినట్టు– రెండు వేల ఆరు వందల సంవత్సరంలో భూమి మానవ నివాస యోగ్యమో కాదో పరిశోధనలు చెయ్యవలసి వచ్చింది.

యుద్ధం ముగిసిన యాభై సంవత్సరాల తర్వాత భూమి మీద ప్రయోగాల కోసం అడుగుపెట్టిన

శాస్త్రవేత్తలు బొగ్గు అయిపోయారు. అణువు చిన్నదే కాని దానిని విచ్ఛిన్నం చేస్తే ఎవరూ ఊహించని ఎనర్జీ విడుదల అవుతుంది. ఒక్కసారి వాతావరణంలో ఇది ప్రారంభమైన తర్వాత అనంతంగా కొనసాగుతూ ప్రతీ అణువునీ స్ప్లిట్ చేస్తుంది. దీనినే 'చెయిన్ రియాక్షన్' అంటారు. ఒక్కసారి ప్రారంభమైన తర్వాత ఆపడం ఎవరితరం కాదు. యాభై సంవత్సరాల తర్వాత ఈ చెయిన్ రియాక్షన్ కొనసాగుతోందంటే దాని తీవ్రత తెలుసుకోవచ్చు. అణుబాంబుల కారణంగా భూమి అగ్నిగుండమైంది.

ఆ కారణంగా భూమి మీద ఏర్పడ్డ వేడికి వాతావరణంలోని వాయువులన్నీ ఆవిరి అయిపోయి ఆధిపత్యం కోసం పోరాటం ప్రారంభించాయి. మారణ హోమం ధ్యేయంగా కొత్తకొత్త ఆయుధాలను తయారు చేశారు. కొన్ని లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేసే ఖండాంతర క్షిపణుల్ని ఫ్లాస్క్ సైజులోకి తీసుకొచ్చారు.

చిన్న చిన్న దేశాలకు పొరుగు దేశాల నుండి వచ్చే 'ముప్పు' అనే బూచిని చూపించడం- ఆయుధాలను అమ్ముకోవడం. ఇదే వాళ్ళకు లాభసాటియైన వ్యాపారం అయింది.


చంద్రమండలం కూడా పెద్ద ఆయుధాగారం అయిపోయింది. మూడు ప్రపంచ యుద్ధాలు వచ్చాయి. అయినా మనిషి విధ్వంసవుదాహం తీరలేదు. మేధస్సు పెరిగే కొద్దీ బుద్ధి వంకర

ఇదేమిటి?

లోపలికొచ్చాను. ఎనిమిదేళ్ళ రషి కంప్యూటర్‌లో బ్లూఫిల్మ్ చూస్తోంది. ఏం చెప్పాలో తెలియక నిలబడిపోయాను.

రెండు వేల వందవ సంవత్సరంలో సెక్స్ ఎద్యుకేషన్ ప్రవేశపెట్టారు. సెక్స్‌పట్ల అవగాహన లేక రెండు వేల సంవత్సరం ప్రాంతంలోని యువతరం చెడుదారులు పట్టింది. వంద సంవత్సరాల చర్చల తర్వాత సెక్స్‌ని విద్యగా ప్రవేశపెట్టారు.

ఛానెల్ మార్చాను. అందులో ఫిజిక్స్ లెక్చర్ వస్తోంది. ప్రపంచంలోని కంప్యూటర్లని అనుసంధానం చేస్తూ 'ఇంటర్‌నెట్' అభివృద్ధి చెందిన తర్వాత అప్పటిలా పిల్లలు స్కూళ్ళకి, కాలేజీలకు




శూన్యం ఏర్పడింది. ఆ శూన్యతని భర్తీ చెయ్యడానికి సముద్రాలన్నీ పొంగి భూమిని ముంచేసాయి. చెయిన్ రియాక్షన్ ప్రభావం అప్పుడు తగ్గింది. చంద్రమండలం నుండి కొంత మంది భూమి మీదకి వచ్చారు.

చంద్రమండలంలో కొత్త ప్రపంచం ఏర్పడ్డ తర్వాత కూడా మనుషులు 'మా దేశం, మేము గొప్ప' లాంటి వాటిని వదలలేదు. అక్కడ కూడా భూమి మీద ఎలా చేసారో అలాగే ప్రవర్తించారు. ప్రకృతిని వశపర్చుకుంటున్నానన్న భ్రాంతిలో దాని విధ్వంసానికి పాల్పడి మూర్ఖంగా ప్రవర్తించినందుకు ఎవరూ బాధపడలేదు. భూమి మీద ఏ దేశాలు వుండేవో చంద్ర మండలం మీద కూడా అన్ని దేశాలూ వున్నాయి. నంబర్ టు అని దేశం చివర తగిలించారు. అమెరికా-2, రష్యా-2, ఇండియా-2 ఇలాగన్నమాట.

అగ్రరాజ్యాలు ఎప్పటిలా చంద్రమండలం మీద మార్గంలో ప్రయాణిస్తోంది. ఏ క్షణంలోనైనా నాలుగో ప్రపంచ యుద్ధం రావచ్చు (చంద్రమండలం మీద) కనుక భూమి మీదికి మనుషుల వలస ప్రారంభం అయింది. మనిషి తనకు పెరిగిన తెలివితేటల వల్ల ఏమీ సాధించలేదు. ప్రతి క్షణం భయంతో బ్రతకడం తప్ప- మా మెంబర్స్ గ్రూప్‌కి చెందిన పెద్దలు వందేళ్ళ క్రితం వచ్చారు. నేను భూమి మీదే పుట్టాను.

అద్భుతమైన ప్రకృతిని నాశనం చేసి మనిషి తన వినాశనాన్ని ఎందుకు కోరుకుంటున్నాడన్నది వేయి సంవత్సరాలుగా వున్న ప్రశ్న. ప్రకృతి రహస్యాలను తెలుసుకుని దానిని తనకు అనుకూలంగా మల్చుకుని సుఖమయి జీవనం గడపాలి కాని వెళ్ళడం ఆగిపోయింది. ఇంటిలో వుండే కంప్యూటర్ ద్వారానే విద్య సాగుతోంది.

"ఎందుకు మార్చావు మమ్మీ" నాకు ఫిజిక్స్ బోరు. బ్లూఫిలం చాలా ఇంటరెస్టింగ్‌గా వుంది. నేను కూడా అలా ఎంజాయ్ చెయ్యాలనుకుంటున్నాను".

"షటప్"

"వై షటప్? నువ్వూ డాడీ ఎంజాయ్ చెయ్యవచ్చు. నేను చెయ్యకూడదు. నా తప్పేమిటి?

తూలిబడపోయి నిగ్రహించుకుని చెప్పాను "రషీ నీది చదువుకునే వయసు. మీకు అందులో విజ్ఞానం వస్తుందని దానిని ప్రవేశపెట్టారు తప్ప మరో ఉద్దేశ్యంతో కాదు. నువ్వూ పెద్దయి సెటిల్

—గోపరాజు ఉమానరసింహారావు

అయిన తర్వాత ఎంజాయ్ చెయ్యవచ్చు".

సాధ్యమైనంత శాంతంగా చెప్పాను. ఈ ప్రశ్న పిల్లలు వేస్తారని అప్పట్లో వాళ్ళు ఊహించి వుండరు.

నా మనస్సులోని భావాలను కంప్యూటర్ స్క్రీన్ మీద కీబోర్డ్ సాయంతో టైప్ చెయ్యాలని వుంది. పూర్వం కాగితం మీద మనసులోని భావాలను రాసుకునేవార్ట. సహజ వనరులన్నీ అయిపోయిన తర్వాత కాగితం కూడా మనిషి జీవితం నుండి దూరమైంది. చేతిలో రాయడం అన్న అద్భుతమైన ప్రక్రియని ఆపేశారు. పిసి (పర్సనల్ కంప్యూటర్)లో టైప్ చేసి ఫ్లాపీలో దాచుకోవాలి.

రాతని బట్టి మనిషి వ్యక్తిత్వాన్ని అంచనా వేసే వారుండేవారు. ఆరోజుల్లో అన్నింటి కంటే అద్భుతమైనది అప్పటి మనుషులు ప్రేమించుకునేవారు. అనుబంధాలు, ఆత్మీయతలూ నిండుగా వుండేవి. ఇప్పుడలాంటివేవీ లేవు. యంత్రానికీ, మనిషికీ పెద్ద తేడా లేదు.

తలుపు చప్పుడైతే వెళ్ళి తలుపు తీసాను. నేను కల్సి జీవిస్తున్న వ్యక్తి నిహాయ్ వచ్చాడు. "హలో నిహితా" నవ్వుతూ పలకరించి వీపుకు వ్రేలాడుతున్న ఆక్సిజన్ సిలిండర్, ఒళ్ళంతా కవర్ చేసే మెటల్ జాకెట్ విప్పి ప్రక్కన పెట్టాడు. ఆ జాకెట్ తొడుక్కోకుండా బయటికి వెళితే ఒళ్ళు పాడైపోతుంది.

నేను ఆదోలా వుండడం చూసి "ఏమిటలా వున్నావు?" అడిగాడు. రషి ఏం చెప్పిందో చెప్పాను.

"ఓ మైగాడ్ ఎందుకలా చెప్పావు? నువ్వు ఇరవయ్యో శతాబ్దంలో పుట్టాల్సిన దానివి. ఆ పరిశోధన కాదు కాని నువ్వు సెంటిమెంటల్‌గా అయిపోయావు. రెండేళ్ళు ఆగి మెచ్యూర్ అయిన తర్వాత ఎంజాయ్ చెయ్యొచ్చని చెప్పాల్సింది."

నిహాయ్ ఎంత దారుణంగా మాట్లాడుతున్నావ్? మానవ సంబంధాలు ఇంత దారుణంగా ఎందుకు తయారయ్యాయి? నిజమే నేను ఇరవయ్యో శతాబ్దంలో పుట్టాల్సిన దానినే. అదే జరిగి వుండే ఎంత బాగుండేది. ప్రశాంత రమణీయమైన ప్రకృతిని ఇప్పటి వాళ్ళు చూసారా? తెల్లవారుజామున తుషార బిందువులు ధరణీమీద అక్షింతల్లా పడుతుంటే చూడ్డానికి ఎంత మధురంగా వుంటుంది? ప్లాస్టిక్ పూవులు పెట్టుకుంటున్న ఈ తరానికి మొక్క ఎదిగి మొగ్గ తొడిగి పువ్వు పుయ్యడం లాంటి అద్భుత దృశ్యం చూసే అదృష్టం ఎక్కడుంది? వేద మంత్రాలతో సమానమైన పక్షుల కిలకిలారావాలతో వాళ్ళు మేల్కొనే వాళ్ళు. ఆక్సిజన్ సిలిండర్ భుజానికి లేకుండా వాతావరణంలో గాలిని పీల్చుకుంటూ స్వేచ్ఛగా బయటతిరిగేవారు. చెట్లకు కాసిన పళ్ళు తినేవారు. ఊహించుకోవడానికే మధురంగా వుంది. ఆరుబయట వచ్చిక బయళ్ళ మీద పడుకుని సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని, నీలి ఆకాశాన్ని చూస్తూ ఆనందం అనుభవించే వార్ట. వాళ్ళెంత కళాత్మకంగా బ్రతికారు?

భగవంతుడి ద్వారా మనిషికి లభించిన వరం ప్రకృతి. మనిషి పంచభూతాల నుండి పుట్టాడు. మళ్ళీ ఆ పంచభూతాల్లోనే భౌతిక శరీరం కల్సిపోతుంది. తల్లిపాలు తాగిన తర్వాత తల్లి రొమ్మునే గుద్దినట్టు ప్రకృతిలోంచి పుట్టి ప్రకృతినే నాశనం చేస్తున్నాడు. లోక వినాశనానికి దోహదం చేస్తున్నాడు.

కంప్యూటర్ తెరమీద "మెసేజ్ ఫ్రమ్ మూన్" అన్న అక్షరాలు కనబడ్డాయి. నేను కంప్యూటర్ కీ బోర్డులో 'ఎంటర్' బటన్ నొక్కగానే తెరమీద నా స్నేహితురాలు రహిజ మొహం ప్రత్యక్షమైంది.

అప్పుడు ఫోనులోనే మాట్లాడుకునే వారు. మొహం కనబడేది కాదు. శాటిలైట్స్‌కి ఇళ్ళలో వున్న కంప్యూటర్స్ అనుసంధానం చేసిన తర్వాత కంప్యూటర్ తెరమీద ముఖాముఖి సంభాషణ జరుపుకోవచ్చు.

"నేను రహిజని మూన్ మీది నుండి మాట్లాడుతున్నాను. నా మాటలు వినబడుతున్నాయా? నా మొహం కనబడుతోందా?



ప్రేయసి చావ్లా

ఇటీవలి జూహీ చావ్లా భర్త లేక బాయ్ ఫ్రెండు జాయ్ మెహతా పుట్టిన రోజు జరిగింది షూటింగు షెడ్యూల్‌లో తెగ బిజీ గా వున్న జూహీ యే పుట్టిన రోజు పార్టీని ఘనంగా ఏర్పాటు చేసింది. రాత్రి 10గంటలకు మొదలైన పార్టీ మర్నాడు తెల్లవారు ఝాము వరకు జరుగుతూనే వుందట. బ్రహ్మాండమైన డెకరేషన్ తో ఏర్పాటు చేసిన ఈ పార్టీ ఫిలిం ఇండస్ట్రీలో రానివి వాళ్లు లేరట.

"ఆ......ఆ.......చెప్ప ఏమిటి విశేషాలు?

"ఏమీ లేదు నిహితా చంద్రమండలం మీద మరో ప్రపంచ యుద్ధానికి కౌంట్ డౌన్ ప్రారంభం అయింది. ఇంకొక్క గంటలో ఆ గ్రహం కూడా భస్మీపటలం కాబోతోంది. మేమందరం చచ్చిపోబోతున్నాం. ఆఖరిసారిగా నీతో కబుర్లు చెబుదామనిపించింది."

"అయ్యో అదేమిటి? మరి భూమి మీదకి వచ్చేయ్యొచ్చు కదా?" ఆతృతగా అడిగాను.

"అన్ని ప్రయత్నాలూ అయ్యాయి. భూమి మీదికి వచ్చే విమానాలన్నీ నెలరోజుల ముందే బుక్ చేసేసుకున్నారు. చావుని ఆహ్వానించటం తప్ప మరో మార్గం లేదు".

"అయామ్ సారీ రహిజా....అసలు మరో ప్రపంచ యుద్ధం రావడానికి కారణం ఏమిటి?"

"ఇంత వరకూ జరిగిన ప్రపంచ యుద్ధాలకు కారణం ఏమిటి? ఇది కూడా అంతే. పొరుగు వాడిని దోచుకుని నాశనం చెయ్యాలన్న దాహం". శాటిలైట్ లింక్ ఫెయిల్ అయింది. రహిజ మొహం తెరమీది నుంచి అదృశ్యమైంది.

ఆక్సిజన్ మాస్క్ తగిలించుకుని బాల్కనీలోకి వచ్చాను. నిహాయ్ ఆల్కహాల్ తీసుకుంటున్నాడు. నిద్ర వచ్చే వరకూ అదే పని చేసి ఒళ్ళు మరచిపోతాడు.

చంద్రుడు మసకమసకగా చిన్నమచ్చలా కనబడుతున్నాడు. అసలీ మనిషి పయనం ఎటువైపు? నాగరికత వెళ్ళివెళ్ళి ఆటవిక దశలో కలుస్తుందా?

గతంలో చంద్రుడినీ వెన్నెలనీ చూసి ప్రేరణ పొందిన కవులు కవిత్వాలు రాసార్ట. అందమైన స్త్రీ మోముని చంద్రబింబంతో పోల్చేవారు. ఏడు వందల సంవత్సరాల్లో చంద్రునిలో మచ్చలు చాలా ఎక్కువయ్యాయి. ఆ గ్రహంలోని వాతావరణాన్ని కూడా కలుషితం చేసాడు మనిషి. ఎక్కడ ఉన్నా మానవుడి ప్రథమ కర్తవ్యం విధ్వంసం. స్వార్థం, ద్వేషం, అసూయలు పెరిగిపోయిన తర్వాత ఏ కొత్త విషయాన్ని కనుక్కున్నా దానిని చెడుకోసమే ఉపయోగిస్తున్నాడు.

భూమిని, చంద్రుడినీ కాదు మొత్తం విశ్వాన్నే నాశనం చేసే వరకు నిద్రపోయేలా లేడు మానవుడు. క్లోనింగ్ ద్వారా మనిషిని పోలిన మనుషుల్ని సృష్టించాడు కాని దేహంలోని ఆత్మని వెళ్ళిపోకుండా నిరోధించలేకపోయాడు. మనిషిలోని "ప్రాణం" రహస్యాన్ని ఛేదించలేకపోయాడు.

ఒకానొకప్పుడు జాతి భేదాలు, లింగ వివక్షత వుండేదట. వెయ్యి సంవత్సరాల తర్వాత ఎంతో మంది పోరాటాల ఫలితంగా ఆ సమస్యలు అదృశ్యమయ్యాయి. మనిషిలోని స్వార్థం పోవడానికి ఎన్ని వేల సంవత్సరాలు పడుతుంది? అప్పటి వరకూ విశ్వం వుంటుందా?

హఠాత్తుగా చంద్రుడిలో మంటలు చెలరేగాయి. అయిదు నిమిషాల తర్వాత ముక్కలుగా అయిపోయి చెల్లాచెదురుగాపడి అదృశ్యమైపోయాయి శకలాలు. విశ్వానికి కొన్ని కోట్ల సంవత్సరాల చరిత్ర వుంది. మనిషిలోని మృగతృష్ణ కారణంగా విశ్వం నాశనమై పోతోంది.

లోపలి నుండి బైనాక్యులర్స్ తెచ్చి ఆకాశంకేసి చూసాను. వాతావరణంలోని దుమ్ముని, ధూళిని ఫిల్టర్ చేసి సరైన చిత్రం మనకు చూపిస్తుందది. కొన్ని వేల సూపర్ జెట్ విమానాలు భూమివైపుకు వస్తున్నాయి. చంద్రగ్రహం నాశనమైంది. భూమిని పూర్తిగా నాశనం చెయ్యడానికి యుద్ధోన్మాదులతో నిండిపోయిన అవివస్తున్నాయి.

"వివేకానందుడు, జీసస్‌క్రీస్తు, గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్, మహ్మద్ ప్రవక్త, గౌతమ బుద్ధుడు- వీళ్ళందరినీ కొన్ని వేల మందిని పుట్టించు భగవంతుడా. మనిషిలోని దానవతని చంపేసి మానవత పెంపొందించే మార్గం చూడు". భగవంతుణ్ణి ప్రార్థించి లోపలికొచ్చాను".